Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 1 | సంచిక : 175 | హైదరాబాద్ | బుధవారం | 06.03.2024 | పేజీలు : 4 | రూ 4/-




## చేపలు, గొర్రెల పంపిణీపై విజిలెన్స్ విచారణకు

## సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

-ప్రాధమిక నివేదిక ఆధారంగా ఏసీబీకి ఇవ్వాలని ఆదేశాలు.

-ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ప్రోత్సాహకం చెల్లింపు.



తెలంగాణవీణ, హైదరాబాద్

చేపలు, గొర్రెల పంపిణీపై విజిలెన్స్ విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ రెండు పథకాలు ప్రారంభమైనప్పటి నుంచి జరిగిన లావాదేవీలన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని విజిలెన్స్ విభాగానికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమికంగా తేలిన అంశాలను ఏసీబీతో పంచుకోవాలని రేవంత్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో పశుసంవర్థక, పాడి, మత్స్య శాఖలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

2

# మహంకాళీ

## అమ్మవారికి మోడీ ప్రత్యేక పూజలు

తెలంగాణవీణ,సికింద్రాబాద్

సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని ప్రధాని నరేంద్రమోజీ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. . ఆలయ అర్చకులు ప్రధాని మోదీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి, వేద ఆశీర్వదం అందజేశారు. ప్రధానితో పాటు ముఖ్యులకు మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టు పక్కల ప్రాంతాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు



## లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు ..

తెలంగాణవీణ, హైదరాబాద్

సార్వత్రిక ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు ఖారారైంది.. కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించాయి. మంగళవారం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్ లోని నివాసంలో కేసీఆర్‌ను ప్రవీణ్ కుమార్ కలిసి తాజా రాజకీయ అంశాలపై చర్చించారు. అనంతరం బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు ఉంటుందని ప్రకటించారు. తెలంగాణను కాపాడేందుకే పొత్తు పెట్టుకున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మాయావతితో మాట్లాడిన తర్వాతనే పొత్తు ప్రతిపాదన పెట్టానన్నారు. పొత్తు విదివిధానాలపై చర్చించామని.. త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలు తమను ఆశీర్వదిస్తారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ కలిసి పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. కొన్ని సీట్లను బీఎస్పీకి కేటాయిస్తామని తెలిపారు. సీట్ల విషయాలు, తదితర అంశాలపై రేపు మాయావతితో మాట్లాడతానని కేసీఆర్ తెలిపారు. సమావేశంలో హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, బాల్క సుమాన్‌తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ దూకుడు...

## మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి ఫిక్స్

మరో అవకాశం ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..

* మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఖరారు చేసిన బీఆర్ఎస్
* ముఖ్య నాయకులతో చర్చించాక నాగర్ కర్నూల్ అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడి
* పొత్తులో భాగంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేయవచ్చునని ప్రచారం

2



## బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య చీకటి బంధం : మోదీ

— కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారింది
— కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ వేల కోట్లు దోచుకుంది
— కానీ బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ దాచిపెడుతోంది
— కుటుంబ పార్టీల అవినీతి బయటపెడుతున్నందుకే నాపై విమర్శలు
— తెలంగాణలో బీజేపీకి మద్దతు పెరుగుతోంది
— ఇక్కడి ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేను
— అభివృద్ధి రూపంలో చూపిస్తానని భరోసా ...

2





## వంద రోజులు పూర్తికాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత : కేసీఆర్

2

తెలంగాణవీణ, హైదరాబాద్

కాంగ్రెస్ పాలన రోజు రోజుకూ దిగజారి పోతోందని, ప్రభుత్వం ఏర్పాటయ్యి వంద రోజులన్నా కాకముందే ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకుంటున్నదని, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అధికారమే పరమావధిగా ఎన్నికలకు ముందు అలవిగాని హామీలిచ్చి, గ్యారంటీల పేరుతో ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అనంతరం మాట మార్చిందన్నారు. తాము సమయం తో సహా ప్రకటించి, ప్రమాణపూర్వకంగా ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చాలని ప్రజలు అడుగుతుంటే.. సమాధానమివ్వడం చేతకాక నాలిక మడతేసి అబద్దాలకు బెదిరింపులకు దిగి తప్పించుకుంటున్నదన్నారు.

# చేపలు, గొర్రెల పంపిణీపై విజిలెన్స్ విచారణకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం....

తెలంగాణవీణ, హైదరాబాద్





చేపలు, గొర్రెల పంపిణీపై విజిలెన్స్ విచారణ జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆ రెండు పథకాలు ప్రారంభమైనప్పటి నుంచి జరిగిన లావాదేవీలన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని విజిలెన్స్ విభాగానికి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమికంగా తేలిన అంశాలను ఏసీబీతో పంచుకోవాలని రేవంత్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో పశుసంవర్ధక, పాడి, మత్స్య శాఖలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలు, ఇటీవల ఈ పథకంలో జరిగిన భారీ అవినీతిని కాగ్ తమ నివేదికలో వేలెత్తి చూపిన విషయాన్నిఈ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఇటీవల గొర్రెల పంపిణీకి సంబంధించిన నిధులను బినామీ పేర్లతో కొందరు ఉద్యోగులు సొంత ఖాతాలకు మళ్లించుకున్న కేసులో ఏసీబీ దర్యాప్తు గుర్తు చేస్తూ.. అదులో శాఖాపరంగా వివరాలేమీ సేకరించలేదా.. అని ఆరా తీశారు. 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో మొదటి విడతకు రూ. 3955 కోట్ల రుణం ఇచ్చిన చేసిన నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రెండో విడతకు ఎందుకు రుణం ఇవ్వటం నిలిపి వేసిందని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అప్పటికే ఈ పథకంపై కాగ్ వివిధ అభ్యంతరాలు లేవనెత్తడం, అవకతవకలను గుర్తించిందని, తదితర కారణాలతో ఎన్సీడీసీ రుణం ఇవ్వలేదని అధికారులు సమాధానమిచ్చారు. ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డీడీలు చెల్లించిన అందజేసిన లబ్ధిదారులకు ఎందుకు గొర్రెలను పంపిణీ చేయలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. రెండో విడతలో 85488 మంది ఇప్పటికే తమ వాటా కింద 25 శాతం డబ్బు చెల్లించారని, దాదాపు రూ. 430 కోట్లు జిల్లా కలెక్టర్ల ఖాతాల్లోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. మరో 2,20,792 మంది లబ్ధిదారులు ఇంకా డబ్బులు కట్టలేదని చెప్పారు. ఈ పథకం అమలు జరిగిన తీరుపై రకరకాల అనుమానాలున్నాయని, దీంతో పాటు చేపల పెంపకానికి సంబంధించి ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారణకు ఆదేశాలు జారీ చేశారు. పాడి రైతులకు ప్రభుత్వం ఇచ్చే ఒక్కో లీటర్కు ఇచ్చే రూ.4 ప్రోత్సాహకం మూడేండ్లుగా ఇవ్వటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు. దాదాపు రూ.203 కోట్ల బకాయిలు పేరుకుపోయాయని చెప్పారు. స్పందించిన ముఖ్యమంత్రి ఏప్రిల్ నుంచి పాడి రైతులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాన్ని క్రమం తప్పకుండా విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. ప్రతి మండలంలో వెటర్నరీ హాస్పిటల్ తప్పకుండా ఉండాలని, 91 కొత్త మండలాల్లోనూ అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మొబైల్ వెటర్నరీ క్లినిక్ సేవలను కొనసాగించాలని, అందుకు అవసరమైన టెండర్లను వెంటనే పిలవాలని చెప్పారు. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీఎస్పీఎస్సీ చేపట్టిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల నియామకాల్లో ఈ విభాగంలో ఏళ్లకేళ్లుగా పని చేస్తున్నవారికి వెయిటేజీ ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలించాలని, వైద్యారోగ్య శాఖలో అమలైన వెయిటేజీ విధానాన్నిఈ విభాగంలోనూ వర్తించేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పశు సంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి స్పెషల్ సీఎస్ ఆధర్ సిన్హా, డెయిరీ డైరెక్టర్ లక్ష్మి, ఫిషరీస్ డైరెక్టర్ గోపి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి..

తెలంగాణవీణ, హైదరాబాద్

మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎంపీగా కొనసాగుతున్న మన్నె శ్రీనివాస్ రెడ్డికి మరోసారి అవకాశం లభించింది. ఆ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలోకి దిగే అవకాశాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కల్పించారు. ఈ మేరకు ఆయనను పేరును అధికారికంగా మంగళవారం ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో తెలంగాణ భవన్ లో కేసీఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ సీట్లలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేశారు. సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డికి మహబూబ్ నగర్ లోక్ సభ స్థానం నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చారు. 2019 మే నెలలో జరిగిన 17వ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన మన్నె శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపీగా విజయం సాధించారు. ఇక నాగర్ కర్నూల్ స్థానం నుంచి స్పష్టత రాకపోవడంతో కేసీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీతో కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకోవడంతో అక్కడి నుంచి బీఎస్పీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేయనున్నారని తెలుస్తోంది..

# వంద రోజులు పూర్తికాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత : కేసీఆర్

తెలంగాణవీణ,హైదరాబాద్

కాంగ్రెస్ పాలన రోజు రోజుకూ దిగజారి పోతోందని, ప్రభుత్వం ఏర్పాటయ్యి వంద రోజులన్నా కాకముందే ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకుంటున్నదని, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. అధికారమే పరమావధిగా ఎన్నికలకు ముందు అలవిగాని హామీలిచ్చి, గ్యారంటీల పేరుతో ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అనంతరం మాట మార్చిందన్నారు. తాము సమయం తో సహా ప్రకటించి, ప్రమాణపూర్వకంగా ఇచ్చిన గ్యారంటీలను నెరవేర్చాలని ప్రజలు అడుగుతుంటే.. సమాధానమివ్వడం చేతకాక నాలిక మడతేసి అబద్దాలకు బెదిరింపులకు దిగి తప్పించుకుంటున్నదన్నారు. మంగళవారం తెలంగాణ భవన్లో మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గాల ముఖ్యనేతలతో కేసీఆర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ గారు మాట్లాడుతూ--- ఎన్నికలకు ముందు ప్రత్యర్థుల దుష్ప్రచారాలకు ప్రభావితమై తమకు మంచిచేసే బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజల ఇట్లా తమకోసమే పని చేసే ప్రభుత్వాలను దూరం చేసుకున్న సందర్భాలు చరిత్రలో ఉన్నాయని వివరించారు. తాము మోసపోయిన సంగతిని గ్రహించి ఆ తర్వాత కొద్దికాలం లోనే వాస్తవాలను తెలుసుకుని తిరిగి ఆదరించారని అన్నారు. ఇదే నేపథ్యంలో తాము గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాగునీరు సాగునీరు కరెంటు వంటి కనీస అవసరాలను తీర్చలేక పోవడం తో తెలంగాణ ప్రజలు విస్మయం చెందుతున్నారని తెలిపారు. తమకు కొత్తగా ఇచ్చే తెలివి లేకున్నా గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను కూడా కొనసాగించలేక తన పాలనలోని డొల్ల తనాన్ని స్వయంగా కాంగ్రెస్ పార్టీ బయటేసుకుంటు ప్రజల్లో అభాసుపాలవుతున్నదని అన్నారు. గెలుపు ఓటములు సహజమని ప్రజా క్షేత్రం లో వుంటూ వారితో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి పోరాడాలని నాయకులకు స్పష్టం చేశారు. నాటి ఉద్యమకాలం నుంచీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్నదని అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజాదరణ పొందాలని పిలుపునిచ్చారు. తాను పాలమూరు ఎంపీగానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించానని గుర్తు చేసారు. ఎంతో ఘనంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను పాలమూరులో అమలుచేసినామన్నారు. పాలమూరు నీటిగోసను తీర్చేందుకు , ఉద్యమ సారధిగా తాను చేసిన పోరాటాలను., నాటినుంచి కరువుకోరల్లో చిక్కుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లాను బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన విధానాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ వివరించారు. నీళ్లు లేక సాగులేక నాడు బండలా ఉన్న పాలమూరును సస్యశ్యామలం చేసి పచ్చని పంటలతో ధాన్య రాసులతో బంగారి కొండలా అభివృద్ధి చేశామన్నారు. నాటి కాంగ్రెస్ సహా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నిలబడిపోయిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడమే కాకుండా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపథకాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలను అభివృద్ధి పనులను ఆటంకపరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటున్నదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ఎత్తి పోతల పథకం ద్వారానే కొడంగల్ కు పుష్కలంగా సాగునీటిని తరలించవచ్చని అట్లా కాకుండా ఉన్నదాన్ని తీసేసి కొడంగల్లుకు లిఫ్ట్ ను మార్చడం సరియైన నిర్ణయం కాదని కేసీఆర్ అన్నారు. ఇటువంటి అనేక అనాలోచిత నిర్ణయాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెప్తారని అన్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య చీకటి బంధం : మోదీ

తెలంగాణవీణ,హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండో రోజు రాష్ట్ర పర్యటన కొనసాగింది . అందులో భాగంగానే సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని ప్రధాని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సంగారెడ్డి జిల్లాకు బయలదేరారు. పటాన్‌చెరులో ఏర్పాటుచేసిన బీజేపీ విజయ సంకల్ప సభకు, అశేష జనవాహిని మధ్య ర్యాలీగా మోదీ చేరుకున్నారు. పటాన్ చెరు : బీఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్య బలమైన చీకటి బంధం ఉన్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి గల రెండు ముఖాలు అని విమర్శించారు. ఈ మేరకు మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సభ'లో ప్రధాని మాట్లాడారు. ''కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి రెండు ముఖాలు. రెండు పార్టీల మధ్య బలమైన అవినీతి బంధం ఉంది. దీని గురించి ప్రపంచం అంతా తెలుసు. కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారింది. కాళేశ్వరం పేరుతో బీఆర్ఎస్ వేల కోట్లు దోచుకున్నది. కానీ బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ దాచిపెడుతోంది. కాళేశ్వరంలో వేల కోట్లు అవినీతి జరిగిందని తెలిసినప్పటికీ కాంగ్రెస్ మౌనం ఉంది. చర్యలు తీసుకోవడానికి బదులు ఆ ఫైలును మూసేసింది. రు తిన్నారు.. మేం కూడా తింటాం అన్నట్టుగా రెండు పార్టీల తీరు ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రెండింటిదీ ఒకే బాట.. ఝూట్.. లూట్ అని మోదీ విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి.. తెలంగాణ ప్రజల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపిన ప్రధాని మోదీ.. ఇక్కడి ప్రజల ప్రేమను తెలంగాణ అభివృద్ధి రూపంలో చూపిస్తానని వెల్లడించారు. ''నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు. ప్రపంచ దేశాల్లో తెలుగు ప్రజలు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. విదేశాల్లో మనవాళ్లను చూస్తుంటే గర్వంగా ఉంది. తెలంగాణ ప్రజల్లో ఎంతో ఉత్సాహం కనిపిస్తోంది. రాష్ట్రంలో బీజేపీని బాగా ఆదరిస్తున్నారు. మీ ఆశీర్వాదాలు వృథా కానివ్వను, ఇది మోదీ గ్యారంటీ. మోదీ ఏదైతే చెబుతాడో అదే చేసి చూపుతాడు. మోదీ గ్యారంటీ అంటే.. ఇచ్చిన హామీని నెరవేర్చే గ్యారంటీ. జమ్మూకశ్మీర్ లో ఆర్టికల్ 370ని రద్దు చేశాం. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంది. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను మార్చుతాం. భారత్ ను ప్రపంచంలో సరికొత్త శిఖరాలకు చేర్చాలి''అని మోదీ పేర్కొన్నారు. ప్రజలే నా కుటుంబం కొందరు నాయకులు గిఫ్ట్ లు తీసుకొని ఖజానా నింపుకుంటున్నారని మోదీ విమర్శించారు. ''అలాంటి వారి దొంగసొత్తును బయటకు కక్కిస్తున్నాం. కొందరు నల్లధనం దాచుకోవడానికి విదేశీ బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారు. ఓ వర్గం తమ కుటుంబాలకు విలాసవంతమైన భవనాలు కట్టించారు. మేము మాత్రం దేశంలో పేదలకు 4 కోట్ల ఇండ్లు కట్టించాం. అందుకే నాకు కుటుంబం లేదంటూ కొందరు నేతలు విమర్శిస్తున్నారు.140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే. దేశంలోని ప్రతి చెల్లి, ప్రతి తల్లి నా కుటుంబమే. ఇండి కూటమికి ఇది అర్థం కావడంలేదు. తాము మోదీ కుటుంబ సభ్యులమని ప్రజలందరూ అంటున్నారు''అని మోదీ తెలిపారు. అభద్రతలో కుటుంబ పార్టీలు దేశంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీల పాలన కొనసాగుతోందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ''కుటుంబ పార్టీలు అధికారంలో ఉన్న చోట వారి కుటుంబాలే బాగుపడ్డాయి. కుటుంబపార్టీలకు దోచుకోవడానికి ఏమైనా లైసెన్స్ ఉందా?. వారసత్వ రాజకీయాలను నేను వ్యతిరేకిస్తున్నాను. కుటుంబపార్టీల కారణంగా ప్రతిభ ఉన్నవారికి అన్యాయం జరుగుతోంది. యువతకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదు. అవినీతిని బయటపెడుతున్నాననే అక్కసుతో కాంగ్రెస్ నాపై విమర్శలు చేస్తోంది. కుటుంబ పాలన సాగించే వారిలో అభద్రత భావం పెరిగింది. వారసత్వ నేతలకు భయం పట్టుకుంది. కుటుంబ పార్టీల నేతలు సొంత ఖజానాను నింపుకుంటున్నారు. కుటుంబ పాలకుల అవినీతిని వెలికితీస్తున్నాం. ప్రజల నమ్మకాన్ని నేనెప్పడూ వమ్ము కానివ్వను. అయోధలో రామమందిరం నిర్మిస్తామని చెప్పాం. ప్రపంచం గర్వించే రీతిలో అయోధ్యలో శ్రీరాముడి ప్రతిష్ఠాపన జరిగింది''అని మోదీ వెల్లడించారు.

# రోడ్డెక్కిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు..

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో

గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు రోడ్డెక్కారు. జంగారెడ్డిగూడెం మండలం పెరంపేట- పంగిడిగూడెం మధ్యలో గ్రీన్ ఫీల్డ్ హైవే అండర్ పాస్ వద్ద టెంటు వేసి పనులు అడ్డుకొని రైతులు ధర్నా నిర్వహించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. న్యాయమైన పరిహారం ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి హైవే పనులు అడ్డుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా రైతులు ఆందోళన కొనసాగించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు తమకు న్యాయమైన పరిహారం ఇవ్వాలంటూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.రైతులకు అతి తక్కువ పరిహారం ఇచ్చి బలవంతంగా భూములు లాక్కోవడం దారుణమని విమర్శించారు. ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం పెంచి ఇస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చి విచారణ పూర్తి అయినా ఆర్బిట్రేషన్ జడ్జిమెంట్స్ ఇవ్వకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆర్బిట్రేషన్ జడ్జిమెంట్స్ ఇచ్చి రైతులకు న్యాయమైన పరిహారం అందించాల డిమాండ్ చేశారు. హైవే పనులు వల్ల దుమ్ము ధూళితో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. హైవే మట్టి పనులతో పంటలపై దుమ్ము, ధూళి పడి రైతులు నష్టపోతున్న పట్టించుకోకపోవడం తగదన్నారు. నిర్వాసిత రైతులకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. బోర్లు కోల్పోయిన వారికి వెంటనే జలకళ పథకంలో బోర్లు వేయాలని కోరారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని సర్వీస్ రోడ్లు బీటీ రోడ్లుగా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఒకవైపు బోర్ ఒక వైపు ఉన్న రైతులకు హైవే కింద నుండి ప్లాస్టిక్ పైపులు అమర్చాలని కోరారు. తగినంత ఎత్తులో అండర్ పాస్ లు నిర్మాణం చేయాలన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.టిడిపి చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్,రావూరి కృష్ణ పెనుమర్తి రామ్ కుమార్ రైతులు ఆందోళనకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు గోలి నర్సిరెడ్డి, వందనపు సాయిబాబా,పి.సోమిరెడ్డి,పి. సత్తిరెడ్డి, గూడపాటి శ్రీనివాసరావు, పరిమి రామారావు, ఆలపాటి మురళి, కొట్టు కనక నరసింహారావు, పుసులూరి శ్రీహరి, పల్లి వెంకటరామారావు, అందుగుల మోహన రావు,మాండ్రు సూర్యచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

**ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మందముల పరమేశ్వర్ రెడ్డి**

తెలంగాణవీణ,ఉప్పల్



నియోజకవర్గం కేంద్రంగానే అభివృద్ధి, ఇంఛార్జీలకే పూర్తి బాధ్యతలు,సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో వేగం,మల్కాజిగిరి పార్లమెంటు నుంచి కాంగ్రెస్‌ను గెలిపించండి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలోనూ సమాంతర అభివృద్ధిని చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్టుగా తెలిపారు. ఎమ్మెల్యేలు లేని చోట ఆయా నియోజకవర్గాల పార్టీ ఇంఛార్జీలకే పూర్తి బాధ్యతలు ఇచ్చి అభివృద్ధి పనులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విచ్చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే ఉప్పల్‌లో ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో వేగం పెరిగిందన్నారు. రెండేళ్లల్లో పూర్తి చేయాల్సిన కారిడార్ పనులు నాలుగేళ్లు అయిన ఎక్కడి పనులు అక్కడే ఉన్నట్టుగా తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఇప్పుడు పనుల్లో వేగం పెరిగిందన్నారు.ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు ఇచ్చి ఆయా నియోజకవర్గాల ఇంఛార్జీల సమక్షంలోనే అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఇవే కాకుండా ఉప్పల్ నియోజకవర్గంలో జంక్షన్ల అభివృద్ధికి సైతం నిధులనుకేటాయించా మన్నారు. రానున్న రోజుల్లో ఇందిరమ్మ కమిటీలను సైతం ఏర్పాటు చేయనున్నట్టుగా చెప్పారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయం చేసుకుంటూ ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలోనే అభివృద్ధి, సంక్షేమ పనులను చేపట్టనున్నట్టుగా చెప్పారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు అడ్రస్ ఉండదన్నారు. పదేళ్లు రాష్ట్రంలోని సంస్థలను, వ్యవస్థలను నాశనం చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ అనేది క్యాడర్ లేని పార్టీ అన్నారు. ఈ రెండు పార్టీలకు పార్లమెంటు ఎన్నికలలో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి గతంలో రేవంత్‌రెడ్డికి భారీ మెజారిటీ ఇచ్చారన్నారు. ఇప్పుడు రాబోయే ఎన్నికలలోనూ ఇదే తరహాలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 16 ఎంపీ స్థానాలలో కాంగ్రెస్‌నే గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగరెడ్డి హరివర్ధన్‌రెడ్డిఉప్పల్ చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్ శివమణి టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ ఆగి రెడ్డి,సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి అంజి రెడ్డి,రాఘువ రెడ్డి కృష్ణా రెడ్డి,సీత రామ్ రెడ్డి రామ్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి ,ఉప్పల్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,సుర్వి మురళి గౌడ్ తవిడబోఈన గిరిబాబు పత్తి కుమార్ ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,ఉమేష్ గౌడ్ ,బజారు జగన్ నాథ్ ,తెల్కల మోహన్ రెడ్డి, అమరేశ్వరి ,వెంకటేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు రఫీక్ ,బాకారం లక్ష్మణ్ శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ ,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి , నాగశేషు ,లూకాస్ ,గరిక సుధాకర్ ,అంజయ్య ఆగం రెడ్డి ,తుమ్మల దేవి రెడ్డి ,ఈగ ఆంజనేయులు ,పాశికంటి నాగరాజ్ ,శ్రీనివాస్ యాదవ్ ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ ,బల్ రెడ్డి , ప్రభు ,బొక్క సురేష్ ,రాజేష్ ముదిరాజ్ ,వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,పెద్ది సీను , పోచయ్య ,పేట మురళి ముదిరాజ్ ,బిల్లకంటి యాదయ్య ,బాలయ్య బాబు ,గోపాల్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు

## - కేక్ కటింగ్ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తెలంగాణ వీణ,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు పెగడ బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుస్సేన్, మేకల ప్రకాష్ రావు, హరి సింగ్, కృష్ణారావు, ఎలకపల్లి లక్ష్మయ్య, గాండ్ల సురేష్, పాల్వంచ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు మురళి నాయక్, సుజాతనగర్ మండల నాయకులు బీరెల్లి భద్రం, సైదులు, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ దావూద్, ఓబిసి టౌన్ అధ్యక్షుడు జయప్రకాష్, కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఉస్మాన్ ఆలీ, యువజన నాయకులు సాయి, శశివర్ధన్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



తెలంగాణవీణ,ఉప్పల్

ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి ని కలిసి ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గం లో నీటి సమస్య రాకుండా చూడాలని ప్రతి డివిజన్ కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలగు పనులకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ప్రభుదాస్ గ్రేటర్‌బిఆర్‌ఎస్‌పార్టీనాయకుడుసాయిజన్‌శేఖర్ జలమండలిఅధికారులుతదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ ధన దాహానికి పేద ప్రజలు బలి

**- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**



తెలంగాణవీణ,ఉప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ లో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న విషయం తెలుసుకున్న మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి వచ్చి కూల్చివేతలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5,8 సర్వే నంబర్లు 30 సంవత్సరాల కింద లేఔట్ చేయడం జరిగిందని 1996లో కొంతమంది సర్ఫేస్ ల్యాండ్ సీలింగ్ ల్యాండ్ అని కొంతమంది కావాలని ప్రయత్నం చేశారని. కాంగ్రెస్ వంద రోజు పాలనలో వాళ్ళ ఆటలు మామూలుగా లేవని. ఇద్దరు నాయకుల హస్తంతో కబ్జాలు అక్రమ నిర్మాణాలు పేద ప్రజల ఇండ్ల కూల్చివేత ఇలా ఎన్నో ధౌర్జన్యాలకు పాల్పడుతున్నారని. అధికారం కోసం ప్రజాప్రతినిధులను భయపెట్టి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని బెదిరింపులు చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు మాజీమంత్రి మల్లారెడ్డి కోట్లాది రూపాయలు లంచాలు తీసుకొని 118 జీవో కింద పర్మిషన్లు ఇప్పిస్తామని దరఖాస్తు చేయించి కోట్లాది రూపాయలు దండుకున్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ నాయకులు మాకు డబ్బులు కావాలని ఇలా ధౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఎయిట్బాధితులకు అన్ని రకాల పర్మిషన్లు ఉన్న అక్రమంగా కూల్చివేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఉన్న ఎమ్మార్వో సంవత్సరం కిందట కళ్ళు మూసుకుని ఉందా అని ఎదవ చేశారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా అధికారులు కాలనీ ప్రజలందరికీ కాంగ్రెస్ నాయకులు డబ్బుల కోసమే ఈ ధౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అర్థమైందని ప్రజలు ఎవరు కాంగ్రెస్ పార్టీని నమ్మి పరిస్థితిలో లేరని ఉన్నారు.అక్రమంగా నిర్మించిన కట్టడాలను వదిలి సామాన్యులు,నిరుపేదల ఇండ్లను కూల్చ డం ఏమిటనిప్రశ్నించారు. బాదితులకు న్యాయం జరిగే వరకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని మీడియా ద్వారా తెలియజేశారు

## పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను కలిసిన షామీర్పేట ధర్మారెడ్డి

తెలంగాణవీణ,ఉప్పల్

మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ ఈటల రాజేందర్ కు అవకాశం ఇవ్వడం అభినందనీయమని, బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ షామీర్పేట్ ధర్మారెడ్డి ఈటల రాజేందర్ ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు



## జలమండలి మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం



తెలంగాణవీణ,హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో.. జలమండలి ఉద్యోగినులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రి, జలమండలి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్ ను.. ఎండీ సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ శిబిరం నిర్వహించారు. ఇందులో 140 మందికి పైగా మహిళా ఉద్యోగులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వీరికి బీపీ, షుగర్, ఈసీజీ, ఎముక, కంటి చూపు, దంత తదితర పరీక్షలు నిర్వహించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవేడుకలు




తెలంగాణవీణ,కాప్రా

**అభయ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 మంది మహిళలకు అవార్డుల ప్రదానం..**

అభయ అసోసియేషన్ ఫర్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఆధ్వర్యంలో మంగళవారం అనుపురం కమ్యూనిటీ హాల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 25 మంది స్త్రీలకు అవార్డులను ప్రధానం చేశారు. ఉదయం వంటల పోటీ నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ తెలంగాణ ఫారెన్సిక్ విభాగం డాక్టర్ అనిత ప్రతిభ కనబరిచిన వారికి పురస్కారం ప్రదానం చేశారు. సంస్థ చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాలను తెలుసుకొని సంస్థ అధ్యక్షురాలు ధేరం ఉషా ను అభయ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని మహిళలకు సర్టిఫికెట్ అందజేశారు. వివిధ రంగాలలో స్త్రీలకు సహాయం అందిస్తున్న వారిని ప్రోత్సహిస్తున్న అభయ సంస్థని కొనియాడారు. అభయ చేస్తున్న కార్యక్రమాలను చూస్తూ స్థానిక నాయకులు అనుముల నర్సింహారెడ్డి తన వంతు సహాయంగా ఓల్డ్ ఏజ్ హోమ్ కి రెండు బెడ్లు డొనేట్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,పావని రెడ్డి , జడ్పిటిఎస్ అనిత, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ ప్రణీత. జలంధర్ రెడ్డి ,డాక్టర్ అవినాష్ లు పాల్గొని సంస్థ నిర్వహిస్తోన్న కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో శేషు ఫౌండర్ ,ఎం సుచిత్ర రెడ్డి (కార్యదర్శి), కే తులసి అలివేణి (సంయుక్త కార్యదర్శి ),అపర్ణ (కోశాధికారి ),గౌరీ, ఝాన్సీ, ఇందిర హేమ, భాను, రత్న , నాగలక్ష్మి,షకీలాలు పాల్గొన్నారు.

# డివిజన్ మహిళా కమిటీ నియామకం..

తెలంగాణవీణ,జవహర్ నగర్



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కాంగ్రెస్ పార్టీమహిళాకమిటీనిమంగళవారం నియమించారు. అధ్యక్షురాలిగా నాటం కామాక్షి, ఉపాధ్యక్షులుగా జపాల నవనీత, మార్కు్ల సుకన్య, ప్రధాన కార్యదర్శిగా ఎద్దుల సింధు, సహాయ కార్యదర్శులుగా గుర్రం రేణుక, కొమ్మారెడ్డి శ్యామల, కట్కూ్రి సుష్మ, గణపురం లావణ్య, ముఖ్య సలహాదారులుగా లింగంపల్లి అనసూయ, బాదావత్ విజయలక్ష్మి గార్లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బదినేని అనంతలక్ష్మి, ఎస్సీ సెల్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, సీనియర్ నాయకులు మందుల రజిత గోపాల్, సుగుణ, చింత విజయ, మంగలరపు లత, భాగ్యలక్ష్మి, జోగి సునీత, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో

## ఈ నెల 6న తైబజార్ వేలం


తెలంగాణవీణ,కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 6న తైబజార్ వేలం మున్సిపల్ చైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ సమక్షంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్. రాజమల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2024- 25కు సంబందించి తైబజార్ వేలం నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గలవారు ఇందుకు సంబంధించి దరఖాస్తులు కార్యాలయంలో అందించాలని కోరారు. దరఖాస్తుతో పాటు రూ. 2 వేల రుసుంతో పేరు మీద రూ. 1 లక్ష డీడి ని తీసుకొని మున్సిపాల్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నంలోపు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాల కోసం కార్యాలయంలో సంప్రదించాలవచ్చన్నారు.

# ఓయూలో ఎబివిపి అధ్వర్యంలో టియంసీ (తృణమూల్ కాంగ్రెస్ పార్టీ) దిష్టిబొమ్మ దహనం

తెలంగాణవీణ,ఓయూ





ఉస్మానియా యూనివర్సిటీ లో ఏ బీ వీ పీ అధ్వర్యంలో వెస్ట్ బెంగాల్ లోని సందేశ్ కాళీ ప్రాంతంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు నిరసనగా యన్ సీ సీ గేట్ వద్ద టి యం సీ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సి మాట్లాడుతూ స్వయంగా మహిళ ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రంలో మహిళలపై అకృత్యాలు జరగడం సిగ్గు చేటు . బెంగాల్ ముఖ్యమంత్రి గా కొనసాగే అర్హత మమతా బెనర్జీ లేదు అని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతుందని టి యం సీ పార్టీ నాయకులు ఎది చెపితే అదే వేదంగా నడుస్తుందని అని అన్నారు .సందేశ్ కాళీ లో మహిళలపై అకృత్యాలు , హత్యలు , భూకబ్జాలు చేసిన వారిని వెంటనే ఉరి తీయాలని అదే విధంగా బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి & విద్యానగర్ విభాగ్ కన్వీనర్ పృథ్వి తేజ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కల్యాణి ,స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శ్రీహరి ,విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరిప్రసాద్, స్టేట్ అల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ , స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాజు, స్టేట్ శోద్ కన్వీనర్ శ్రీధర్ , స్టేట్ ఎస్ ఎఫ్ ఓ కో కన్వీనర్ కోటేశ్వర్ , స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ దృహన్ , వికాస్, వెంకటేష్ , వినయ్ , నందిని ,రాజు ,విద్యానగర్ టౌన్ సెక్రెటరీ ప్రణీత్ , యూనివర్సిటీ నాయకులు శివ శంకర్ ,నేతాజీ , రోహిత్, మనీష్ , కావ్య , మాధురి , స్వాతి , అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బాసటగా..!

తెలంగాణవీణ,హైదరాబాద్





ఇటీవల జియాగూడ బైపాస్ రోడ్డులో సీవరేజీ నెట్ వర్క్ పైపులైన్ పనుల కోసం మ్యాన్ హోల్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన శ్రీనివాస్, హనుమంతు, వెంకటేశ్వర్లు అనే ముగ్గురు కార్మికుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆర్థికంగా సాయం అందించి వారి కుటుంబాలను ఆదుకుంది. జాతీయ సఫాయి కర్మాచారి ఛైర్ పర్సన్ ఎం.వెంకటేషన్.. మంగళవారం హైదరాబాద్ విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బాధిత కుటుంబాలకు.. ఒక్కో కుటుంబానికిగాను రూ.10 లక్షల చొప్పున.. మూడు కుటుంబాలకు కలిపి మొత్తం రూ.30 లక్షల చెక్ లను తక్షణ సాయంగా జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డితో కలిసి అందజేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో.. ఈ తక్షణ సాయం అందజేశారు. అంతకుముందు ఛైర్ పర్సన్ ఎం.వెంకటేషన్.. ఎండీ, ఉన్నతాధికారులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎంలు రఘు, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# డా.ఎ.ఎస్.రావు నగర్ సొసైటీ నూతన కమిటీ ....

తెలంగాణవీణ,కాప్రా

కాప్రా సర్కిల్ డా. ఏఎస్ రావునగర్ కాలనీ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో ఉమ్మడి వేధిక సోమయ్యచారీ ప్యానల్ ఘన విజయం సాధించింది. ఈ మేరకు మంగళవారం ప్యానల్ సభ్యులు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. సొసైటీ అధ్యక్షులుగా బి. బాల గంగాధర తిలక్, ఉపాధ్యక్షులుగా నాగయ్య ఎర్రం, కార్యదర్శిగా కేసోజు సోమయా చారీ, సంయుక్త కార్యదర్శిగా ఎం. బసవేశ్వర రావు , కోశాధికారిగా దామోదర్ రెడ్డి , మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎస్. రామ లక్ష్మి, రంజనా మలత్కర్, బీవీ సుబ్బారావు, ఎ. రాజమల్లు, విజయ్ కుమార్ లను ఎన్నుకున్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయండి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

తెలంగాణ వీణ,భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో






ఈనెల 11న జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎస్పీ రోహిత్, ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. రామాలయ దర్శనం అనంతరం జిల్లాలోని అభివృద్ధి పనులపై రివ్యూ మీటింగ్ కు గిరిజన భవన్ లో అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. లక్ష్మీపురం గ్రామ సమీపంలో ఎంపిక చేసిన సభ స్థలంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రామాలయ దర్శనం, హెలిపాడ్ నిర్మాణం, సభాస్థలికి ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. సభకు వచ్చే ప్రజలకు అవసరమైన తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. సభా ప్రాంగణంలో హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక దళం సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం జిల్లాలో జరిగే అన్ని అభివృద్ధి పనులు పురోగతిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ధరణి, ఎల్లారెస్, ప్రజా పాలనకు మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, దరఖాస్తు చేసుకున్నారు ఎంతమంది అర్హులు ఉన్నారు అన్ని వివరాలపై ప్రణాళికలను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. గృహ లక్ష్మి గృహ జ్యోతి పథకాలకు మొత్తం వచ్చిన దరఖాస్తులు మొత్తం లబ్ధిదారుల వివరాలను సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్య వైద్య శాఖలకు ఇప్పటివరకు మంజూరు అయిన నిధులు చేపట్టిన పనులు, మన ఊరు మనబడి, జిల్లాలోని అన్ని పాఠశాలలు అంగన్వాడీ, కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులు పై నివేదికలను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. శ్రీరామ నవమి నాటికి భద్రాచలం వద్ద నిర్మిస్తున్న రెండవ వంతెన పనులు పూర్తి అవ్వాలని అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని నేషనల్ హైవే అధికారులు ఆదేశించారు. వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా తీసుకునే సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మిషన్ భగీరథ అధికారులు ఆదేశించారు. భద్రాచలం రామాలయ పరిధిలోని భూముల వివరాలు మరియు భద్రాచల రామాలయ అభివృద్ధి కొరకు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని రామాలయ ఈవో రమాదేవిను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. బుధవారం సాయంత్రంలోగా అన్నిశాఖలఅధికారులుఅభివృద్ధిపనుల పురోగతిపై నివేదికలు సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు జిల్లాలో ఇప్పటివరకు ఇచ్చిన పోడు పట్టాల సంబంధించిన వివరాలను నివేదిక అందజేయాలని డీఎఫ్ కృష్ణ గౌడ్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి డి విద్యాచందన, డిఆర్ఓ రవీందర్ నాథ్, జిల్లా పరిపాలన అధికారి గన్య, డి ఎం హెచ్ ఓ శిరీష, డీఎస్ఓ రుక్మిణి, భద్రాచలం ఆర్టీవో కే.దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బి ఈఈ అర్జున్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎక్సైజ్ సూపరెంటెంట్ జానయ్య, ఇరిగేషన్ ఎస్సీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరకాల మార్కెట్ డైరెక్టర్ పదవి ఆశిస్తున్న బొచ్చు కుమార్

తెలంగాణవీణ,వరంగల్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, పీసీసీ పదవితోపాటు ఎమ్మెల్సీ, రాజ్యసభ నామినేటెడ్ పదవుల కోసం నాయకులు బారులు తీరుతున్నారు. టికెట్లు త్యాగం చేసిన వారితోపాటు పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించిన నేతలు కూడా పదవుల కోసం పోటీ పడుతున్నారు ఎన్నికల సమయంలో టికెట్లు దక్కని వారికి పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు వారికి కూడా సర్దుబాటు చేయాల్సి ఉండడంతో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే నిశితంగా పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది.అలాగే ప్రతి ఒక్క నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు పది సంవత్సరాల నుండి కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఫలితం దక్కేలా అధిష్టానం గుర్తించాలని పరకాల మున్సిపాలిటీ పట్టణంలో 4వ వార్డు అధ్యక్షుడు బొచ్చు కుమార్ పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పదవిని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఎక్కడ పార్టీలు మారే వలస వాదులకే ప్రాధాన్యత పార్టీ కోసం కష్టపడ్డవారిని కనుమరుగు చేస్తే ప్రయత్నంలో కొందరు నియోజవర్గ నాయకులు పట్టణ నాయకులు తెరాస నాయకులను పార్టీలో చేర్చుకోవడం కాంగ్రెస్ కార్యకర్తలను హత్య చేసినట్టే అవుతుందని ప్రజలు కాంగ్రెస్కి తోడుగా ఉన్నప్పుడు ఈ కౌన్సిలర్లు వచ్చి కొత్తగా కాంగ్రెస్ చేసేది ఏముంది అని ఎగతాళి చేసిన రోజులు ఉన్నాయి కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను శత్రువులు చూసిన ఆ తెరాస నాయకులు ఒక సంక్షేమ పథకం అందకుండా చేసే ఎన్నో రకాలుగా ఇబ్బందులు గురిచేసి అవమానించారు కనీసం ప్రజాస్వామ్య విలువలు మరిచి వారు వ్యవహరించిన తీరు ప్రతి కార్యకర్తపై సామాన్య ప్రజలపై ప్రభావం పడింది కాబట్టి స్థానిక ఎమ్మెల్యే పరకాల నియోజకవర్గంలో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు న్యాయం చేయాలని అలాగే వారికి ముందుగా ప్రియాతి ఇవ్వాలని నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించాలని ఈ సందర్భంగా కోరారు

# మనలో ఒకడు మన మల్లన్న

తెలంగాణవీణ,వరంగల్



మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సిఐ పి మల్లయ్య తన చేతలతో వైవిధ్యం చూపిస్తున్నారు.గత నెల 8 వ తేదీన సిఐ గా ఛార్జ్ తీసుకున్న కొద్ది రోజులలోనే తన మార్కు చూపిస్తున్నారు. సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమయాన్ని వృధా చేయకుండా వెంట వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారు. ఒకప్పుడు పోలీస్ స్టేషన్ వద్ద ఎప్పుడు చూసినా జనం ఉండేవారు కానీ మల్లయ్య వచ్చినప్పటి నుంచి ప్రజలను ఎక్కువసార్లు తిప్పించుకోకుండా వెంట వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల మన్ననలు పొందుతుండడం గమనార్హం. ఫ్రెండ్లీ పోలీసింగ్ మారుపేరుగా మారుతూ అదే విధంగా నేరం చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మంచి వాళ్లకు మంచి వానిగాను చెడ్డ వాళ్లకు చెడ్డవాడు గాను ఉంటూ నిరంతరం పోలీస్ స్టేషన్ లోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు అంతేకాకుండా సమాజం పట్ల ఓ యువత మేలుకో నీ శక్తిని నువ్వు తెలుసుకో""" కార్యక్రమంలో చాలా చక్కగా మాట్లాడి యువతకు ఆదర్శంగా ఉంటున్నారని కూడా యువకులు అనుకుంటున్నారు. తాను రాకముందు వచ్చిన తర్వాత పలు రకాల చెట్లను పెట్టి తన క్యాబిన్లో కూడా చెట్లను ఉంచి పచ్చడి వాతావరణం కల్పించడం కొసమెరుపు పోలియో చుక్కల రోజున పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలీసులు అన్ని రకాలుగా అన్ని అంశాలలో సహాయకారిగా ఉంటూ ప్రజల యొక్క క్షేమం కోసం పనిచేస్తారని నిరూపించారు అంతేకాకుండా స్టేషన్లో ఉన్న ఎస్ఐలు కూడా బాధితుల నుంచి ఫిర్యాదులు సేకరించి వెంట వెంటనే చర్యలు తీసుకోవడం శుభసూచకమని మిస్ కాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# 30 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

**అక్రమంగా పిడిఎస్ బియ్యం కొన్న అమ్మిన చట్ట ప్రకారం నేరం.**

**ఈ విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు - క్రిమినల్ కేసులు -బైండోవర్ చేయడం జరుగుతుందని జిల్లా పౌరసరఫరాధికారి ఏలూరు హెచ్చరిక.**

తెలంగాణవీణ,ఏపీ బ్యూరో



చాట్రాయి మండలం డి పోలవరం గ్రామంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా అగుచున్నవని వచ్చిన సమాచారం మేరకు ఆర్ సత్యనారాయణ రాజు ,జిల్లా పౌరసరఫరాధికారి మరియు వారి సిబ్బంది వెంటనే డి పోలవరం నగరు శివారు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి , అనుమానాస్పదంగా ఉన్న TS 05 UC 2829 , అశోక్ లేలాండ్ లారీని బియ్యం లోడుతో ఉండుట గమనించి వెంటనే సదరు డ్రైవర్ చిలక రవికుమార్ ను బియ్యం నకు సంబంధించిన బిల్లులు , అనుమతి పత్రములను చూపించమని కోరగా సదరు వ్యక్తి ఏ విధమైన బిల్లులను చూపించక పోవుటచే లారీలో ఉన్న బియ్యం స్టాకు లను పరిశీలించగా 30 టన్నులు కలిగి ఉన్న పని , వీటిపై విచారణ చేయగా సదరు బియ్యం కార్డుదారుల దగ్గర నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరిగి బ్లాక్ మార్కెట్ నకు తరలించుచున్నామని చెప్పినాడు మరియు సదరు ఎచ్చటి నుండి తీసుకొని వచ్చినావని, ఎవరికి చెందినవని విచారణ చేయగా కృష్ణ శివద్వీప్ మరియు పెద్దిరెడ్డి రామచంద్రరావు వారు రాత్రి PDS బియ్యం కార్డుదారుల వద్ద నుండి కొను గోలు చేసి తిరిగి బ్లాక్ మార్కెట్లో అమ్ముటకు మా లారీని రవాణా చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నామని విచారణలో తెలిపియున్నాడు. నిత్యవసర వస్తువుల చట్టం 1955 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ, 2018 చట్టం ప్రకారం సదరు 30 టన్నుల PDS బియ్యం అక్రమంగా రవాణా చేయుచున్న కృష్ణ శివదీప్, పెద్దిరెడ్డి రామచంద్రరావు, డ్రైవర్ చిలక రవికుమార్ లపై 6A కేసు, క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని జిల్లా పౌర సరఫరా అధికారి ఏలూరు వారు తెలిపియున్నారు.